శ్రీరస్తు

ఆనందవల్లీ స్తోత్రం

శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

ఆనందవల్లీ స్తోత్రం - భావార్థముతో -

01. నమస్తే లలితే దేవీ శ్రీమత్ సింహాసనేశ్వరీ।
భక్తానాం ఇష్టతే మాతా శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

సింహాసనాధీశ్వరివై, తన భక్తులను ప్రేమించు మాతృస్వరూపమై, శ్రీ లలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లీ దేవిని మనఃపూర్వకముగా ధ్యానిస్తున్నాను.

- - - === - - -

02. చంద్రోదయం కృతవతీ తదంగేన మహేశ్వరీ।
ఆయుర్దేహీ జగన్మాతా శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

తన కర్ణాభరణముచేత పూర్ణచంద్రుని దర్శింపజేసిన పరదేవతా, శ్రీ లలితా స్వరూపిణీయైన శ్రీ ఆనందవల్లీ దేవిని నాకు పూర్ణ ఆయుర్దాయమును ప్రసాదించ వలసినదిగా మనఃపూర్వకముగా ధ్యానిస్తున్నాను.

- - - === - - -

03. అగస్త్యేస శ్రీకాంతే సారంగత వత్సలే।
ఆరోగ్యం దేహిమే నిత్యం శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

అగస్త్యేశ్వర స్వామి దేవేరివై, నిన్ను పరిపూర్ణముగా శరణు వేడినవారిని అమితముగా కరుణించే శ్రీ లలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లీ దేవిని నాకు పరి పూర్ణమైన ఆరోగ్యమును ప్రసాదించవలసినదిగా మనఃపూర్వకముగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

04. కళ్యాణీ మంగళం దేహి జగన్మంగళకారిణీ।
ఐశ్వర్యం దేహిమే నిత్యం శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

ఈ చరాచర జగత్తుకు మంగళములను ప్రసాదించే శుభకారిణియైన కళ్యాణిని నాకు ఐశ్వర్యమును ప్రసాదించ వలసినదిగా శ్రీ లలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లీ దేవిని మనఃపూర్వకముగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

05. చంద్రమండల మధ్యస్తే మహా త్రిపురసుందరీ।
శ్రీచక్రరాజ నిలయే శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

చంద్రమండల మధ్యములో స్థితురాలైన శ్రీమత్ త్రిపురసుందరికి, శ్రీ చక్రములో సదా వసించే శ్రీ లలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లీ దేవికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

- - - === - - -

06. రాజీవలోచనే పూర్ణే పూర్ణచంద్ర విధాయినీ।
సౌభాగ్యం దేహిమే నిత్యం శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

పద్మములవంటి నేత్రములు కలిగి శోభిస్తూ, పౌర్ణమి నాటి పూర్ణ చంద్ర స్వరూపిణియై, శ్రీ లలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లీ దేవిని నాకు సౌభాగ్యమును ప్రసాదించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

07. గణేశ స్కంద జననీ వేదరూపే ధనేశ్వరీ।
కీర్తిమ్వృద్ధించమే దేహి శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

గణేశునకు, సుబ్రహ్మణ్యునకు మాతృమూర్తియై, సమస్త వేదసారము తానై, శ్రీ లలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లీ దేవిని నాకు యశస్సును, అభివృద్ధిని ప్రసాదించ వలసినదిగా మనఃపూర్వకముగా ధ్యానిస్తున్నాను.

- - - === - - -

08. సువాసినిప్రియే మాతా సౌమంగళ్యవర్ధినీ।
మాంగళ్యం దేహిమే నిత్యం శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

సువాసినులైన స్త్రీలయందు ప్రియము కలిగినదై, వారి మాంగళ్యమును వృద్ధి పొందించునదై, సకల శుభములను ప్రసాదించే శ్రీ లలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లి దేవికి మనఃపూర్వకముగా నమస్కరించుచున్నాను.

- - - === - - -

09. పర్వర్ధనై భక్త్యా ఇష్టానాం ఇష్టదాయితే।
శ్రీ లలితే ధనం మే నిత్యం శ్రీ ఆనందవల్లీ నమోస్తుతే॥

భక్తి మార్గం ద్వారా ముక్తిని ప్రసాదించునదై, తనకు ఇష్టులైన వారు కోరిన సమస్త కోరికలను తీర్చునదై, నిత్యము ధనమును, సంపదను ప్రసాదించు శ్రీ లలితా స్వరూపిణి యైన శ్రీ ఆనందవల్లీ దేవిని మనఃపూర్వకముగా ధ్యానించుచున్నాను.

- - - === - - -

10. శ్రీ ఆనందవల్లీ ఇదం స్తోత్రం యః పఠేత్ శక్తి సన్నిధౌః।
ఆయుర్ బలం యశో వర్చో మంగళం చ భవేత్ సుఖం॥

శ్రీలలితా స్వరూపిణియైన శ్రీ ఆనందవల్లీ స్తోత్రమును నిత్యం భక్తిపూర్వకముగా దేవీ సన్నిధిలో పఠించిన వారికి దీర్ఘాయుష్షు, శక్తి, ఆరోగ్యము, కీర్తి, ఐశ్వర్యము నిస్సంశయముగా లభించి ఆనందకరమైన జీవితాన్ని గడుపుతారు.

- - - === - - -

- - ఇతి " శ్రీ ఆనందవల్లీ స్తోత్రం " సంపూర్ణమ్ - -


உத்திரமேரூர் அருள்மிகு ஆனந்தவள்ளி தாயார்


(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)